# తోడు

◆ పొన్నాడ సత్యప్రకాశరావు ◆

**ఒళ్ళు మండింది వి.వి.యస్.యస్. మూర్తికి. ఒళ్ళు కాలింది అనలేదు కాబట్టి ఇదేదో థర్డ్ డిగ్రీ బర్న్స్ కేసు అనుకో అక్కర్లేదు.**

పుంలింగం కాబట్టి డౌరీడెత్ కూడా కాకూడదు. మండటానికి కాలడానికి చాలా తేడా ఉందన్న మాట. ఇంతకీ అంత పొడుగు మనిషికి, సారీ పొడుగు పేరు గల అయిదున్నర అడుగుల మనిషికి ఒళ్ళు మండటానికి కారణం ఉద్యోగంలో చేరిన మరుక్షణం నుంచి అందరూ వేసే ఒకే ప్రశ్న వలన. అదే—

"పెళ్ళెప్పుడోయ్" అని.

ఓ పాతికేళ్ళ చక్కని, పెళ్ళికాని కుర్రాడికి బ్యాంక్‌లో ఉద్యోగం వచ్చిన వెంటనే తెలిసిన వాళ్ళు, తెలియని వాళ్ళు పై ప్రశ్న వెయ్యడంలో వాళ్ళకైతే తప్పు కనపడలేదు కానీ వీర వెంకట శివ సుబ్రమణ్యమూర్తికి మాత్రం ఒళ్ళు మండింది. "నీ పెళ్ళి చూసి కాని ఈ కట్టె కాటికి వెళ్ళదురా సుబ్బీ" అని అతని బామ్మ అందుకొంటే మరీ మండేది. "నా పెళ్ళి అయ్యాక నా కొడుకు పెళ్ళి చూడాలంటుంది నీ కట్టె— కాటికి మాత్రం అప్పుడే వెళ్ళదులే బామ్మా" అనుకొనేవాడు.

"ఇప్పుడేకదా ఉద్యోగంలో చేరింది నాకు చాలా హాబీలున్నాయి. ఫోటోగ్రఫీ, గిటార్ నేర్చుకోవాలి, మంచి బుక్స్, క్యాసెట్స్ లైబ్రరీలు సమకూర్చుకోవాలి. భారత్ దర్శన్ చేయ్యాలి" వీటన్నింటి డబ్బుకావాలి. ఇప్పటినుంచే సంసారంలో ఇరుక్కొంటేకుదరదు"అని చెప్పితప్పుకొనేవాడు.

"అదీ నిజమే! ఈ రోజులలో పాతికేళ్ళకి ఆడపిల్లలకే పెళ్ళిళ్ళు కావటం లేదు. కుర్రాడ్ని ఓ రెండేళ్ళ పాటు హాయిగా ఉండనిద్దాం" అనుకొన్నారు బరువు బాధ్యతలతో విసిగిపోతున్న కొందరు పెద్దలు.

* * *

◆ ◆ ◆

**కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించబడిన కథ**

◆ ◆ ◆

అయితే అసలు పెళ్ళిచేసుకొనే ఉద్దేశం లేదు మూర్తికి. ఏ బాదరబందీ లేకుండా బ్రహ్మచారిగానే కాలం గడపసాగాడు.


* * *

అలా ఓ మూడేళ్ళు గడిచాయి. బెండకాయ ముదిరిపోతోంద్రా— అని కాటికి వెళ్ళే సూచనలు ఎక్కడా కనపడని బామ్మగారు వాపోతూనే ఉన్నారు. "గుండెలమీద కుంపట్లు" ఉన్నవాళ్ళు మూర్తి, అతని పెద్దల వెనుక తిరుగుతూనే ఉన్నారు. అయితే ఈ మధ్య మూర్తిలోనూ మార్పు వచ్చింది. ఈ మధ్య గాలి అమ్మాయిల మీదకి మళ్ళుతోంది. అందుకు కారణం అతను ఎక్కువగా చదివే తెలుగు సకుటుంబ వారపత్రికలు కావచ్చు. అయితే పెళ్ళిచేసుకొని సంసార సాగరంలో మునుగీతలు కొట్టడానికి మనసు ఒప్పుకోవటం లేదు. "అందుకు పెళ్ళే అక్కర్లేదురా కన్నా! కొంచెం రేటు ఎక్కువే అయినా ఇండియన్ స్టాండర్డ్స్ మార్క్ గల "ఫ్యామిలీలు" ఉన్నాయి నాయనా! ఎటువంటి భయాలు పెట్టుకోకు" అని కొంత మంది కళారాధకులైన ఫ్రెండ్స్ ప్రోత్సహించినా ధైర్యం చాలటం లేదు మూర్తికి.

* * *

ఆ రోజూ ఎప్పటిలాగే బ్యాంక్‌కి వెళ్ళడానికి

# మన పనులు మనమే చేసుకొనేటప్పుడు ఇంక పెళ్ళాలెందుకోయి?



బస్ కోసం నుంచున్నాడు. బస్సెందుకో లేటయింది. ఒకసారి మట్టా చూసి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. ఓ అందమైన అమ్మాయి కొద్దిగా దూరంగా నుంచుని ఉంది. అప్పుడప్పుడు బస్సు ల వైపూ చూస్తూ చేతిలో ఉన్న పత్రిక చదువుకొంటూం ది. ఆ సమయంలో బస్ కోసం వెయిట్ చేసే వాళ్ళందరూ మూర్తికి తెలుసుకానీ ఆ అమ్మాయిని చూడటం అదే ప్రథమం. అప్పుడే నిద్ర లేచినట్లుగా ఉండే మత్తు కళ్ళతో చాలా అందంగా ఉంది. ఆమె ఎందుకో తన వైపు చూడటంతో తత్తరపడి మొఖం త్రిప్పుకొన్నాడు. ఎవరో క్రొత్తగా వచ్చినట్లుంది. రోజూ ఇదే టైంకి వస్తే బాగుంటుందనుకొన్నాడు. మళ్ళీ ఓర కంటితో ఆమె వైపు చూసాడు. పత్రిక చూస్తున్న ఆమె పెదవులు నవ్వీ నవ్వనట్లుగా నవ్వాయి. ఏదో జోక్ కాబోలు. అలాగే నవ్వుతూ మళ్ళీ అతని వైపు చూసి వ్యానిటీ బ్యాగ్ సర్దుకొని అతని ముందుగా వచ్చి అతనికి ఎడంగా ఆగబోతున్న బస్సు వైపు నడిచింది. కొద్దిగా కలవరపడి వెనుకకు రెండడుగులు వేసి ఇంకెటో చూడబోయి ఆమె ఎక్కిన బస్ నెంబర్ చూడబోయాడు. ఆశ్చర్యం! అదృష్టం! అతను వెయిట్ వేస్తున్న నంబరే! హుర్రే! అనుకొంటూ రన్నింగ్ క్యాచ్ వేసాడు. ఖాళీగానే ఉండటంతో సీటు దొరికింది.

కూర్చుంటూ ఆమెకేసి వెతికాడు. అతనికి రెండు సీట్ల అవతలి సీటులో కూర్చోబోతోంది. అప్పుడు చూశాడు ఆమె నడుము మీద అందమైన మడతను. సృష్టిలో అందమైనది స్త్రీ అయితే ఆ స్త్రీలో అందమైనవి ఆ మత్తుకళ్ళా? ఆ నముడు మీద నొక్కులా? అలా ఆలోచిస్తున్నంతలో అతను

## కధ



### బుల్లితెరమీద మరో 'హీరో కూతురు'

శశికపూర్' మంచి నటుడే కాదు, దర్శకుడు కూడా. అతని గారాల కూతురు 'సంచనాకపూర్'ని వెండితెరమీద హీరోయిన్‌ని చెయ్యాలని ప్రయత్నించాడు. ఆమె 'హీరో హీరాలాల్' చిత్రంలో నటించింది కానీ, ఆ తరువాత పరిశ్రమలో ఎక్కడా కనిపించలేదు. కాని ఇప్పుడు ఆమె బుల్లితెర మీద 'తోడా సముద్ర తోడా స ఆకాశ్' అనే సీరియల్‌లో కనిపించబోతోంది. ఆమె భర్త సంజీవ్ భట్టాచార్య ఆ సీరియల్‌కి దర్శకుడు.

దిగవలసిన స్టేజీ దాటి పోవటంతో చేసేది లేక తరువాత 'స్పీడ్ బ్రేకర్' స్టేజి దగ్గర దిగలేక దిగలేక దిగిపోయాడు.

ఆ రోజు బ్యాంక్‌లో పిచ్చి గీతలు గీయటం తప్ప, అదే అతని పని కాకపోయినా, మరే పని సరిగ్గా చెయ్యలేదు. కౌంటర్లో క్యాష్ తేడావస్తే గప్‌చిప్‌గా జేబులోంచి తీసి సర్దుబాటు చేసాడు. సాయంకాలం "జబర్ దస్తీ ఆడది" సినిమా చూసి 'మెస్'లో భోంచేసి రూముకి పోయి పడుకొన్నాడు. సినిమాలో హీరోయిన్ "వగ్నా" టైటిల్ పాత్రను చాలా "బరువు"గా పోషించింది. ఆ బరువుల నటనకు మూర్తికి ఉన్న కాస్త మతిపోయింది. అతనికి ఎందుకో పడుకొనే ముందు బామ్మ మాటలు గుర్తుకు వచ్చి మొదటిసారిగా అతనికి బామ్మ అంటే అభిమానం పుట్టుకొచ్చింది. అది ఆ రోజు అతను చూసిన భామల ప్రభావం. ఆ అమ్మాయి ఎవరో కనుక్కోవాలనుకొంటూ నిద్రలోకి జారుకొన్నాడు.

★ ★ ★

అదో పూలతోట. ఆమె ఎప్పటిలా మత్తు కళ్ళతో అలవోకగా అతని వైపు చూస్తూ వచ్చి అతని చేతులలో వాలింది. ఆమె పాదవి పట్టుకొని సుతారంగా పూలపానుపుపై పడుకోపెట్టాడు. సిగ్గుతో ఆమె మొహాన్ని మూసుకోబోయింది చేతులతో— కాని అతని చేతులు ఆమె లేత వ్రేళ్ళను నొక్కిపెట్టి ఉంచటంతో వీలు కాలేదు. పెదవి నొక్కుకుంటూ కళ్ళు మూసుకొని ఉండిపోయింది. ఆ దృశ్యం ఎంతో మనోహరంగా ఉంది. కళ్ళు, ముక్కు, పెదవులు మెడ అంతవరకు ఒకరకమైన అందం. అది కళాత్మకం అయితే ఆ దిగువ అంతా రసాత్మకం. సముద్రపు ఒడ్డున. విరిగిపడుతున్న తరంగాలలా అతని స్పర్శకు మెలికలు తిరుగుతున్న ఆమె నడుం ఒంపులతో అతని మొదటి ముద్దు వారి ప్రయాణానికి దిష్టి తగలకూడదనేమో ఆ తోటలోని పూలన్నీ వాటిని కప్పివేసాయి.

★ ★ ★

అతని ఉద్రేకం చల్లారటంతో మెలకువ వచ్చింది. ఎంత అదంమైన అనుభవం! కలలోనే ఇంత ఇదిగా ఉంటే, వాస్తవంలో!!?? ఇంక నిద్రపట్టలేదు. అయితే వేడి చల్లారటంతో అతని ఆలోచనలు మళ్ళీ మొదటికొచ్చాయి. ఎందుకిలా అవుతున్నాడు తను. బ్రహ్మచారిగా గడపలేడా! క్షణికానందంలో ఏముంది? పేరే క్షణికానందం కదా! ఆఫ్ట్రాల్ జెనిటల్స్, అదర్ వైజ్ మెంట్ ఫర్ యూరినేషన్ యండ్ సచ్ డిస్‌చార్జెస్! వాటి స్థానం ఏమిటి అని ఆలోచిస్తే ఎంత అసహ్యం వేస్తుంది. ఆ రెండు క్షణాల కోసం నిగ్రహం కోల్పోయి సంసార బంధంలో ఇరుక్కోవడమా? "నో" అని గట్టిగా నిర్ణయించుకొని పడుకున్నాడు. అయితే అతనికి కలిగినది ప్రసూతి, శ్మశాన వైరాగ్యాల వంటి మరో తాత్కాలిక వైరాగ్యం. అదే ప్రణయ వైరాగ్యం అని అతనికి తెలియదు.

★ ★ ★

మరునాడు ఉదయం పేపరు చదువుకొంటున్న మూర్తిని పలుకరించారు ఆ ఇంటి ఓనర్ సీతాపతిరావు గారు.

"ఏముంది, ఏమిటి విశేషాలు? నిన్న నీకేదో ఉత్తరం వచ్చినట్లుంది. ఇంటి దగ్గర అంతా కులాసానా" పోస్ట్‌మాస్టర్‌గా రిటైర్ అయిన సీతాపతిరావుగారికి అందరి విషయాలు కావాలి.

"క్రొత్తగా ఏముంటుందండీ! పాతపాటే. మళ్ళీ పెళ్ళిచూపులట. అమ్మాయిని చూడటానికి వస్తాం అని చెప్పేసేం! రెండ్రోజులలో వస్తాం. అక్కడే పెళ్ళి చూపులు" అని వ్రాసారండీ తప్పించుకోవడం ఎలానా అని ఆలోచిస్తూ చెప్పాడు మూర్తి.

"అవునయ్యా మరి! పెద్దవాళ్ళకు తొందరగానే ఉంటుంది మరి! ఇంక బెట్టు చాలించి ఒప్పుకోవయ్యా అంటూ "ఏమేవ్ కాంతం! అబ్బాయికి కాఫీ తీసుకురా" శ్రీమతిని పిలిచారు.

"అప్పుడే ఇది మూడోసారి మీకిది! అన్నిసార్లు తాగడం మంచిది కాదని డాక్టర్ చెప్పారా" అంటూ ఇద్దరికీ కాఫీ తీసుకొచ్చారు చంద్రకాంతమ్మ గారు.

'నా రేజర్ కనపడ్డం లేదు కొంచెం చూద్దూ' కాఫీ త్రాగుతూ అడిగారు సీతాపతిరావుగారు.

"గెడ్డం గీసుకొనేది నేనా మీరా? ఎక్కడో పెట్టడం, మర్చిపోవటం" సణుక్కొంటూ లోపలికి వెళ్ళిపోయిందావిడ.

"అవును బాబాయిగారు! ప్రతి చిన్న విషయానికి పిన్నిగారిని విసిగించటమెందుకు? మీ పనులు మీరు చేసుకోవచ్చుగా" మూడేళ్ళుగా వాళ్ళ ఇంట్లో అద్దెకుంటున్న మూర్తికి ఆ మాత్రం చనువుంది.

"సరేవోయ్! మన పనులు మనమే చేసుకొనేటప్పుడు ఇంక పెళ్ళాలెందుకోయ్? నా బ్రష్ మీద పేస్ట్ వెయ్యటం దగ్గరనుంచి ఆఫీసుకు వెళ్ళే ముందు నా జోళ్ళు పాలిష్ చెయ్యటం వరకు నాకు నా కాంతమే చెయ్యాలి. నేను చేసుకోలేనా అనేది కాదు ప్రశ్న. ఇళ్ళ దగ్గరకు మల్లెపూల లాంటివి వస్తాయికదా! తను ఎప్పుడూ తనంతట తాను కొనుక్కొని పెట్టుకోదు. నాకెంత మతిమరుపున్నా నేను మాత్రం గుర్తుపెట్టుకొని పూలుకొనుక్కొని పట్టుకెడితే ఎంత ఆనందిస్తుందో తెలుసా. మన గురించి అనునిత్యం పట్టించుకొనే మనిషి ఇంకొకరు ఉండాలి. మనకేమయినా అయితే తల్ల

◆◆◆

**మూర్తిలో మార్పు వచ్చింది. ఈ మధ్య గాలి అమ్మాయిల మీదకు మళ్ళుతోంది.**

◆◆◆

డిల్లిపోయే మనిషి ఉండటం అదృష్టం. తల్లిదండ్రులు కాని, ప్రాణస్నేహితుడు కాని ఎల్లవేళలా నీకు అండగా ఉండలేరు. ఎటువంటి పరిస్థితిలోనైనా, ఎంత పర్సనల్ విషయమైనా నీకు తోడునీడగా ఉండగలిగేది నీ భార్య ఒక్కర్తే. నువ్వు నీ ఆఫీసులో ప్యూన్‌వి కావచ్చు. కాని నీ ఇంటిలో నువ్వో మహారాజువే. అందరూ అసహ్యించుకొనే ఓ నేరస్తుడి క్షేమాన్ని కోరుకొనేది అతని భార్య మాత్రమే. నువ్వెంత చేసినా, పెట్టినా నీ కొడుకులు కూతుళ్ళు బంధువులు తృప్తిపడకపోవచ్చు. నన్నింతవాడిని చెయ్యడానికి నేనెంతో కష్టపడ్డానురా అని వృద్ధిలోకొచ్చిన కొడుకుతో అన్నప్పుడు కన్నందుకు పెంచాలి కాబట్టి అది మీ కర్తవ్యం అంతే అని కన్నకొడుకన్నపుడు నీకు శాంతి దొరికేది కేవలం నీ భార్య చెంత మాత్రమే! నువ్వు వయసులో ఉన్నప్పుడు మీ దగ్గర డబ్బున్నప్పుడు విన్నెవరయినా అభిమానిస్తారు. కాని నీ వయసుడిగినప్పుడు సంపద తరిగినప్పుడు కూడా నిన్ను నిన్నుగా ప్రేమించగల వాళ్ళను నువ్వు వయసులో ఉన్నప్పుడే సెలక్ట్ చేసుకోవాలి. నా మాట విని నీకు నచ్చిన అమ్మాయిని చూసి పెళ్ళిచేసుకో! నీకు ముప్ఫయి వచ్చేసాయిగా! ఇంకో అయిదారేళ్ళలో ఇద్దరు పిల్లల్ని కూడా కనేస్తే నువ్వు రిటైర్ అయ్యే టైముకి వాళ్ళ చదువులు కంప్లీట్ అయిపోవాలి. లేదంటే చాలా బాధలుపడాలి. ఇది అనుభవం మీద చెబుతున్నా'' అని ముగించారు. ఇంతలో స్నానానికి నీళ్ళు పెట్టేసానండోయ్ అని కాంతమ్మగారు పిలవడంతో లోనికి వెళ్ళిపోయారు. బ్యాంక్ వైపు దారి తీసాడు మళ్ళీ డైలమాలో పడ్డ మూర్తి.

★ ★ ★

బ్యాంకులో అది ప్రమీలారాజ్యం అనే చెప్పాలి. లేడీస్ ఎక్కువ. పెళ్ళికాని వాళ్ళే ముగ్గురున్నారు. ఆ రోజు మూర్తి పరిశీలనగా అందరిని చూశాడు. ఫెయిర్ సెక్స్‌ని ఊరికే అన్నారా? ఒక్కొక్కరిలో ఒక్కో ప్రత్యేకత ఉంది.

◆ ◆ ◆

**పత్రిక చూస్తున్న ఆమె పెదవులు నవ్వీ నవ్వనట్లుగా నవ్వాయి.**

◆ ◆ ◆

''ఏంటి గురూ? ఎప్పుడూ తలొంచుకుపోయే వాడివి. దొంగ చూపులు చూస్తున్నావు. తేనెటీగ కుట్టిందా?'' గుసగుసలాడాడు కొలీగ్ జగదీష్, మూర్తితో'' అబ్బే ఏంలేదురా! తడుముకొన్నాడు మూర్తి. ''దాచకు గురూ! మన రాగిణికి నీ మీద ఉంది. నువ్వు ఊ అనాలే కాని ఎక్కడికి రమ్మంటే అక్కడికొస్తుంది. అందులోనూ పోతే బాసు ట్రాన్స్‌ఫర్ అయ్యాక ఇంకో తోడుకోసం చూస్తోందట. మన అటెండర్ వెంకటేష్ చెప్పాడు. నవ్వేసి ఆలోచనలతో మునిగిపోయాడు సంభాషణ పొడిగించటం ఇష్టం లేక మూర్తి.

ఆడవాళ్ళు పనిచేసే ప్రతి ఆఫీసులోనూ జగదీష్ లాంటి వాళ్ళు ఉంటారు. ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు. ఎవరితో తిరుగుతున్నారు వారిక్కావాలి. నిన్న ఫలానా ఆమె ఫలానా వాడి స్కూటర్ మీద వెళ్ళింది గురూ అని రోజంతా చెబుతాడు జగదీష్. అతని బాధల్లా ఆమె చెడిపోతోందేమోనని కాదు అతనికి ఆ ఛాన్సు ఇవ్వలేదని. అందరి మీద కామెంట్స్ చెయ్యడమే అతని హాబీ. వయస్సు ముఫ్ఫయి మూడు దాకా ఉంటాయి. పెళ్ళికాలేదు. అయితే అనుభవాలకు కొదవులేదు. ఉమర్‌ఖయాం మా గురువు గురు. చచ్చాక దొరికే రంభలు మనికి అక్కర్లేదు గురూ అంటూ ఉంటాడు. అతనివల్లే రాగిణికి పాత మేనేజర్‌కి సంబంధం ఉందని గొడవలు జరిగాయి. మేనేజర్ ట్రాన్స్‌ఫర్‌కి దారితీసాయి. అసలు కారణం జగదీష్‌ని రాగిణి ఛీ కొట్టడమే.

''నా డిమాండ్ డ్రాఫ్ట్ తయారయిందాండీ'' ఎవరో అడగటంతో వాస్తవంలో కొచ్చిన మూర్తి అడిగిన కస్టమరెవరా అని చూడబోయి ఆశ్చర్యానందంలో మునిగిపోయాడు. ఆ రోజు బస్‌స్టాపు దగ్గర మెరపులా మెరసి మాయమయిన తార. చకచక నీట్‌గా డి.డి. వ్రాసి చేతికిస్తూ ''పి.ఓస్''కి అప్లయ్ చేస్తున్నారా అని అడిగాడు. తల ఊపి డి.డి. తీసుకు వెళ్ళిపోయింది కొంచెం మొహం చిట్లించుకొని. గబగబా డి.డి. అప్లికేషన్‌లో ఎడ్రస్ కోసం చూశాడు. ఆర్. మృదుల. గాంధీనగర్ అని ఉంది. డి.డి. చూడగానే ఎందుకో అర్థమవుతుంది. మళ్ళీ అడగటం ఎందుకు తనని తాను తిట్టుకున్నాడు. సాయంత్రం గాంధీనగర్ అంతా తిరిగాడు ఎక్కడయినా కనబడుతుందేమోనని, నిరాశే మిగిలింది.

★ ★ ★

మర్నాడు బ్యాంక్‌కి వెళ్ళేసరికి అందరూ ఒకచోట చేరి గుసగుసలాడుకొంటున్నారు. విషయం ఏమిటో క్యాషియర్‌ని అడిగాడు. ''ఏం ఉంది బాస్! మన జగదీష్ గాడి ఆటకట్టు. ఆ మధ్య మనవాడు ఎవర్తినో వెంటపెట్టుకొని పార్కులకి హోటల్స్‌కి తిరిగాడుగా. ఇప్పుడు కడుపొచ్చిందట. పెళ్ళిచేసుకొమ్మని తన వాళ్ళని వెంటపెట్టుకొచ్చిందట. మీ అమ్మాయికి చాల మందితో సంబంధాలున్నాయి. నేనే అనేమిటి అని బుకాయించబోయాడట కానీ మనవాడు వ్రాసిన ఉత్తరాలు మరికొన్ని సాక్ష్యాలు పట్టుకొని వాళ్ళు పోలీస్



## అదీ కారణం

దర్శకుడిగా కె.విశ్వనాథ్ గురించి వేరే చెప్పనక్కరలేదు. జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు పొందాడాయన. కాని హిందీలో ఆయన వేసిన చిత్రాలన్నీ అదోలా వుంటాయి. రేఖ నటిస్తున్న 'ఔరత్' చిత్రానికి ఆయనే దర్శకులు. కాని సెట్లో ఒక సీనును శశిలాల్ నాయర్ దర్శకత్వం వహిస్తూ కనిపించాడు. కారణం అడిగితే ''విశ్వనాథ్ గారు నాకు గురువు. ఆయన లేనప్పుడల్లా ఆయన చిత్రాలన్నీ నేనే దర్శకత్వం బాధ్యతను తీసుకుంటాను. ఇంతకు ముందు కూడా చాలా సార్లు ఆయన చిత్రాల్లో పనిచేశాను'' అని చెప్పాడు. అందుకే విశ్వనాథ్ హిందీ చిత్రాల్లో ఏదో మార్పు కనిపిస్తుంది!

స్టేషన్‌దాకా వెళ్ళారట. ఆ యస్సై మన హీరోని పిలిపించి మర్యాదగా పెళ్ళిచేసుకొంటే సరి లేదంటే ఉద్యోగం పీకించి జైళ్ళో పడేస్తానన్నాట్ట. మన వాడి ఫాదర్ ఆ వెధవకి నాకూ అసలు సంబంధం లేదని కలుగచేసుకోలేదట. ఇంక చేసేది లేక పెళ్ళికి ఒప్పుకొన్నాడట. రేపే గుళ్ళో పెళ్ళట'' అంటూ చెప్పాడు. అతనిలో కొంచెం ఆనందం కనిపించింది మూర్తికి. అతనికి పెళ్ళి అయ్యింది కానీ జగదీష్‌లా తిరగాలని ఉంటుంది. కాని ధైర్యం చాలదు. ఇప్పుడు జగదీష్ దెబ్బతినడంతో అదొక రకమైన ఆనందం కలిగింది ఇతనికి. లేడీస్‌లో ముఖ్యంగా రాగిణే ఆనందంగా కనిపించింది. నాలుగు నెలల క్రిందట జరిగిన సంఘటన గుర్తువచ్చింది మూర్తికి.

ఆ రోజు సినిమా హాల్లో జగదీష్ వేరే యువతితో కనపడ్డాడు. గొప్పకోసం ఆ అమ్మాయిని తన ఫ్రెండ్‌గా పరిచయం చేసాడు కూడా. ఆ తరువాత ఎంతవరకీ కొత్త స్నేహం. పెళ్ళిచేసుకొంటావా అని మూర్తి అడిగినప్పుడు పెళ్ళా! భలేవాడివోయి ఇది ఎన్నో హాండో రమ్మనగానే వచ్చేసింది. సెకెండ్‌హాండ్‌ని ఎవడుచేసుకొంటాడురా అన్నాడు. ఇప్పుడా యువతినే చేసుకోవలసి వచ్చిన జగ దీష్ పరిస్థితి మూర్తిని ఇంక్కా ఆలోచనలలోకి నెట్టివేసింది.

★ ★ ★

జగదీష్ భవిష్యత్ తలచుకొంటే భయమేస్తుంది. బహుశః ఇద్దరూ వారి వారి వెనుక జీవితాలు తెలుసుండి ఒకరినొకరు ట్రాప్‌చెయ్యబోయి అందులో ఒకరు గెలిచుంటే మాత్రం అది మరీ దుర్భరం. ఓడిపోయినవారికి సీతాపతి మాస్టారుగారు చెప్పిన తోడునీడగా వాళ్ళుండగలరా? జీవితంలో సెక్స్ ఒక భాగం కావాలి కాని అదే జీవితం కాకూడదు. కోరికలు చెలరేగుతున్నా నిగ్రహించుకొని బ్రహ్మవారిగా వయసులో ఉన్నప్పుడు గడపవచ్చేమో కాని జీవితం చరమాంకంలో భౌతికమైన కోరికలు లేనప్పుడు ఒంటరిగా గడపటం కష్టం. అప్పుడు తోడు అవసరం చాలా ఉంటుంది. కాని మాస్టారుగారన్నట్లు అప్పుడెక్కడ నుంచి వస్తుంది తోడు? మరునాడు పెళ్ళిచూపులకి వెళ్ళడానికే నిర్ణయించుకొన్నాడా బ్రహ్మవారి.

★ ★ ★

ఆ రోజు ఉదయం వచ్చారు ఊరు నుంచి మూర్తి తల్లిదండ్రులు. బామ్మగారు కూడా పనికట్టుకొని వచ్చారు. మూర్తి మారడం చూసి సంతోషించారు.

"సాయంత్రం నాలుగ్గంటలకి వెళ్దాంరా!" అన్నారు మూర్తి తండ్రి. "ఎక్కడ? ఎవరు?" అడిగాడు మూర్తి.

"మీ బ్యాంకు జాతే. ఆయన కార్పొరేషన్ బ్యాంకులో పనిచేస్తున్నాడట. కూతురు ఒక్కర్తె. యం.కాం. పాస్ అయ్యింది. గాంధీనగర్‌లో స్వంత ఇల్లుందట'' అని చెబుతూ మిగతా వివరాల కోసం ఆయన డైరీ చూడసాగారు. గాంధీనగర్ అనగానే మూర్తిలో ఉత్సాహం వచ్చింది. తండ్రి దగ్గరగా వచ్చి డైరీలోకి చూడసాగాడు. "అమ్మాయి పేరు నోట్ చేసా. ఫోటో పంపించారు కాని ఊర్లో మర్చిపోయా... ఆ ...' ఇదిగో పేరు "అంటుండగానే డైరీలోకి చూసి, ఎగిరినంత పని చేసాడు మూర్తి. 'అర్. మృదుల' అని ఉంది. అయితే ఇంకో మృదుల ఉండకూడదా అనే అనుమానం మొలకెత్తడంతో కొద్దిగా నిరుత్సాహపడ్డాడు. ఆ మృదుల తను చూసిన మృదులే కావాలని వేయి దేవుళ్ళకి మొక్కుకున్నాడు. మూర్తి ప్రార్థన ఫలించాలని మనమూ ఆశిద్దాం!!!

●

## అమితాబ్ 'షో' ఫ్లాప్?



'అమితాబ్ బచ్చన్'కు మనదేశంలోనే కాదు విదేశాల్లో కూడా ఎంతో మంది అభిమానులు ఉన్నారు. ఆయన తెరమీద కాని, స్టేజిమీద కాని కనిపిస్తే చాలు ప్రేక్షకులు ఆనందోత్సాహాలతో పొంగిపోతారు. అమితాబ్ ఎప్పుడు విదేశీ 'షో'కి వెళ్ళినా సూపర్‌హిట్ అనే చెప్పాలి. అమితాబ్‌లా తాను కూడా షోని హిట్ చెయ్యాలని ప్రయత్నించి అనిల్ కపూర్ ఫెయిల్ అయ్యాడు. కాని ఈ మధ్య కెనడాలో అమితాబ్ ఇచ్చిన షోకి జనం బాగానే వచ్చారు కానీ పూర్వంలా ప్రతిస్పందించలేదట!


## అపూర్వశక్తిగల ఉంగరం

మీరు ఇప్పుడూ నిరాశచెందకండి. శుభముహూర్తంలో గ్రహానుసారం తయారుచేయబడిన ఈ తాంత్రిక ఉంగరం ధరించడం వలన కోరుకున్న స్త్రీ లేదా పురుషుని వశం చేసుకునే వీలుంది. కఠిన హృదయులు కూడా మీ వశంలోకి వచ్చి, మీ అడుగు జాడలలో నడుచుకుంటూ మీ ఆజ్ఞను శిరసావహిస్తారు. ఇష్టపడినవారితో వివాహం జరుగుతుంది. ఉద్యోగం దొరుకు తుంది. ప్రేతాత్మలతో మాట్లాడవచ్చు. కోర్టులో గెలిచే అవకాశం ఉంది. పరీక్షలలో ఉత్తీర్ణులవ్వవచ్చును. వ్యాపారంలో లాభం వస్తుంది. దుష్టగ్రహాలు శాంతిస్తాయి. జీవితం సుఖశాంతులతో నడుస్తుంది.

ఈ తాంత్రిక ఉంగరం యొక్క వెల రూ. 51/-24 గంటలలో వెంటనే ప్రభావం చూపిస్తుంది. మీ పేరు ప్రకారం అష్టధాతువులతో తయారుచేయబడుతుంది. చాందీవారి ప్రత్యేక సికిందర్ ఉంగరం వెల రూ. 101/- తపాలా ఖర్చులు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉంగరాల ప్రభావం ఎప్పుడూ తప్పుగా పనిచేయదు. వీటి ప్రభావం సరిగా కనుక లేకుంటే మీరు చెల్లించిన మూల్యానికి రెట్టింపు వాపసు చేయబడుతుంది. ఇది వాస్తవం కాదని నిరూపించగలిగినట్లయితే అట్టివారికి రూ. 1000/- నగదు రూపములో ఇవ్వబడుతుంది. ఒకసారి వాడి చూడండి మీకే తెలుస్తుంది.

V.P.P.ద్వారా తెప్పించుకునే చిరునామా:

DADHICHI ASHRAM (M)
P.O. Maira Barith (GAYA)